ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

బుధవారం 18 -12-2024 జనరల్ 1

# శీతాకాల విడిదికి రాష్ట్రపతి.. వెల్ కమ్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17 :** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. మంగళవారం హకీంపేట్ విమానాశ్రయంలో ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా భారీ కాన్వాయ్‌తో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు. తొలుత ఏపీలో మంగళవారం జరిగిన ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొన్నారు.అనంతరం ఏపీలోని గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో హకీంపేటకు వచ్చారు. రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులు, అధికారులు ఉన్నారు. కాగా...మంగళవారం నుంచి ఈ నెల 21 వరకు సికింద్రబాద్‌లోని బొల్లారంలో ద్రౌపది ముర్ము ఉండనున్నారు. నేడు రాష్ట్రపతి నిలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం, అధికారులు, పౌరులతో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించనున్నారు.

## అయ్యో ..ఎంత కష్టమొచ్చింది బిడ్డా.! ..ఫిజిక్స్ టీచర్ టార్చర్.. సెవెంత్ క్లాస్ స్టూడెంట్ సూసైడ్...



2లో

## ఫస్ట్ నైట్ వధువు ఇచ్చిన పాలు తాగిండు.. తెల్లారేసరికి సీన్ సితారే...?



3లో

## పెళ్లి మండపంలోనే మరదలిని ఒళ్లో కూర్చోబెట్టుకొని వరుడి సరసాలు.. పాపం పెళ్లి కూతురు..?.



3లో

## హష్ మనీ కేసు.. ట్రంప్‌కు భారీ షాక్...



3లో

# విపక్షాల లొల్లి లొల్లి...



## ఎలాంటి చర్చ లేకుండా మూడు కీలక బిల్లులకు ఓకే

◆ లగచర్ల రైతులకు బేడీల అంశంపై చర్చకు విపక్షాల డిమాండ్ ◆ అసెంబ్లీ ఇయ్యాల్టికి వాయిదా...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చ జరపాలని విపక్ష నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళవారం జరిగిన సమావేశాల్లో కూడా ఈ ఘటనపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళనల మధ్యే అధికార పక్షం మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను ఆమోదించింది. సభలో ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు ఆమోదం లభించింది.

రాష్ట్ర పర్యాటక విధానంపై కూడా కొంతసేపు చర్చ జరిగింది. ఆ తర్వాత సభ బుధావారానికి వాయిదా పడింది. ఇదిలాఉండగా.. సభను బీఆర్ఎస్ ఎమ్మెల్యే తప్పుదోవ పట్టిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్పీకర్ పర్మిషన్‌తో అప్పులపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలు నిర్వహించగా.. హరీశ్‌రావు, భట్టి విక్రమార్క మధ్య వాదనలు కొనసాగాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రూ. 1.27 కోట్లు అప్పులు చేసిందని హరీశ్ రావు ఆరోపించారు. వీళ్ల ఐదేళ్ల పాలన పూర్తయ్యేసరికి అప్పులు 6.36 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేశారంటూ ధ్వజమెత్తారు. తమ హయాంలో రూ. 4,17,496 కోట్లు మాత్రమే అప్పు ఉందని .. కానీ రూ. 7లక్షల కోట్లకు పైగా మేము అప్పులు చేశామంటూ ప్రచారం చేశారని ఆరోపించారు. ఆ తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని సభలోనే శ్వేతపత్రం కూడా విడుదల చేశామని తెలిపారు. తాము ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి అప్పులు చేయడం లేదని అన్నారు. స్పీకర్ పర్మిషన్‌తో ఈ విషయంపై చర్చించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు .అనంతరం టూరిజం పాలసీపై స్వల్పకాలిక చర్చ తర్వాత సభ బుధవారానికి వాయిదా పడింది.

# భట్టి వర్సెస్ హరీష్..

## - సవాళ్లు, ప్రతి సవాళ్లతో దద్దరిల్లిన రాష్ట్ర అసెంబ్లీ..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** తెలంగాణ అసెంబ్లీలో వినూత్న రీతిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. లగచర్ల ఘటనపై నిన్న చర్చకు అనుమతించకపోవడంతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ షర్ట్‌లతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనకు నిరసనగా తమ చేతులకు బేడీలు వేసుకొని వచ్చారు. అటు ఎమ్మెల్సీలు కూడా నల్ల దుస్తులు ధరించి మండలికి చేరుకున్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్ర అప్పులపై తెలంగాణ అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య వాడివేడి చర్చ నడించింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం కోటి 27 లక్షల 208 కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ఈ లెక్కన వచ్చే ఐదేళ్లలో 6 లక్షల 36 వేల కోట్ల అప్పు చేయబోతుందన్నారు. తమ పాలనలో చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం

మిగతా 2లో

## నువ్వు మొగోడివైతే అలా చేయి..

# రేవంత్‌కు కేటీఆర్ సవాల్...!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17 :** రేవంత్ రెడ్డికి దమ్ముంటే కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీని నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.. ఈ-ఫార్ములా కార్ రేసింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. దమ్ముంటే నువ్వు మొగోడివైతే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని వెల్లడించారు. కేబినెట్‌లో మాట్లాడటం సరికాదని.. సభలో చర్చ చేద్దామంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ-కార్ రేసింగ్‌పై విచారణకు గవర్నర్ ఆమోదంపై

మిగతా 2లో

# శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల రచ్చ..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు చైర్మన్ పోడియం ముందు ప్లకార్డ్సు ధరించి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. గుండెపోటుతో ఆసుపత్రికి వచ్చినా రైతుకు బేడీలా? ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కేడీల రాజ్యం.. బేడీల రాజ్యం అంటూ నినాదాలలో మండలి సమావేశాలను అడ్డుకున్నారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని, ప్రత్యేక చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల నిరసనను అధికార పక్ష సభ్యులు తప్పుబట్టారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ్యులను

మిగతా 2లో

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు..

# వ్యతిరేకించిన విపక్షాలు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 17:** లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన జమిలి ఎన్నికల బిల్లు ఎట్టకేలకు మంగళవారం పార్లమెంట్ ముందుకొచ్చింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు.

**ఓటింగ్..** జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో

మిగతా 2లో



2


## మహిళా సంఘాలకు

# గుడ్ న్యూస్..

- చీర డిజైన్ ఫైనల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

# ఫార్ములా -ఈ కార్ రేసు కేసు..

# ఏ 1గా కేటీఆర్.. అరెస్టుకు రంగం సిద్ధం...!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** రాష్ట్ర పాలిటిక్స్‌లో ఫార్ములా -ఈ కార్ రేసు వ్యవహారం కలకలం రేపుతోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసుకు రంగం సిద్ధం అవుతున్నది. ఆయనపై కేసుకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాసినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఎఫ్ఐఆర్ నమోదుకు ఏసీబీ సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఏ-1 గా కేటీఆర్, ఏ-2గా పురపాలక శాఖ అప్పటి స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్ పేరును

మిగతా 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# కూల్చివేతలు... హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పాటు తర్వాత అక్రమంగా నిర్మించిన ఇండ్ల పై చర్యలు తప్పవనీ స్పష్టం చేశారు. కూకట్ పల్లి లోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైడ్రా ఏర్పాటుకు ముందు నిర్మించిన నిర్మాణాలను కూల్చబోమని రంగనాథ్ తెలిపారు. కూల్చివేతలపై హైడ్రాపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైడ్రా ఏర్పాటుకు ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లదని, జూలై తర్వాత నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఖచ్చితంగా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఇటీవల తీసుకున్న హైడ్రా అనుమతులను పరిశీలిస్తామని తెలిపారు. వాటిలో లోపాలుంటే ఆ నిర్మాణాలను అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా కృషి చేస్తుందన్నారు. పేదల జోలికి హైడ్రా రాదని, పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రంగనాథ్ సూచించారు.





# ప్రతీ రోగికీ సేవలందించాలి..

# ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి ముర్ము

**ఇయ్యాల్టిన్యూస్, ఏపీ, డిసెంబర్ 17:** ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని తాను కోరుతున్నా అని.. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలన్నారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలన్నారు. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని రాష్ట్రపతి సూచించారు. ఏపీ పర్యటనలో భాగంగా మంగళవారం మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ.. 'పానకాల స్వామికి నా ప్రార్ధన. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా



మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరం. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలి' అని అన్నారు.

# ఏదులాబాద్ శ్రీ గోదా సమేత రంగనాథ స్వామి ఆలయంలో...

# ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు...



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 17:** మేడ్చల్ జిల్లా ఘటకేసర్ మండలం ఏదులాబాద్ గ్రామం లో దాదాపు ఆరు శాతాబ్దాల క్రితం వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాథ స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సికింద్రాబాద్ నుంచి సుమారు 30 కి.మీ దూరం లో ఘటకేసర్ మండల కేంద్రానికి 5 కి. మీ దూరం లో వెలసిన క్షేత్రం గోదా సమేత రంగనాథ స్వామి దేవాలయం. సుమారు 600 సంవత్సరాల చరిత్ర గల దేవాలయం ఇది . అందమైన రాజ గోపురం ,గోపురం పైన రక రకాల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఆలయ ఆవరణంలో పుష్కరిణి స్నానమాచరించి భక్తులు స్వామి దర్శనం చేసుకుంటారు . అద్భుతమైన కట్టడాలు, చక్కని శిల్పకళా ఎంతో రమణీయంగా ఉంటుంది . ఇక్కడ వైష్ణవ సంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తువటారు... ఇక్కడ బ్రహ్మోత్సవాలు శ్రావణ మాసంలో ఘనంగా జరుగుతాయి. దీంతో పాటు గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహిస్తారు. కాగా.. శ్రీమహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన ధనుర్మాసం ప్రారంభం కావడంతో మంగళవారం ఉదయం ఈ ప్రముఖ పుణ్య క్షేత్రంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.



## నా మంత్రి పదవి అధిష్టానం చేతుల్లో ఉంది : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** నా మంత్రి పదవి అధిష్టానం చేతుల్లో ఉందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీల్లో రాజగోపాల్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ అంశం సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం నేతలు చూసుకుంటున్నారని, నేను కూడా మంత్రి పదవి ఆశిస్తున్నానన్నారు. రాష్ట్రానికి కొత్త అసెంబ్లీ భవనం అవసరమని, సచివాలయం పక్కన ఎన్టీఆర్ గార్డెన్ లో కొత్త అసెంబ్లీ భవన నిర్మాణం జరిగితే వ్యూ చూడటానికి బావుంటుందన్నారు. ఇందుకోసం అవసరమైతే ఎఫ్టీఎల్ పరిధిని కుదించవచ్చని అభిప్రాయపడ్డారు. సచివాలయం, అసెంబ్లీ, అమరవీరుల స్థూపం, హుస్సేన్ సాగర్ ఒడ్డున చూడ చక్కగా ఉంటాయన్నారు. సచివాలయం, అసెంబ్లీ పక్క పక్కన ఉంటే పాలన పరంగా బావుంటుందని వ్యాఖ్యానించారు. గోదావరి జలాలతో జంట నగరాలలోని కుంటలను, చెరువులను నింపొచ్చని.. ప్రభుత్వం దీనిపై పరిశీలన చేయాలన్నారు.

## మహిళా సంఘాలకు గుడ్ న్యూస్..

## చీర డిజైన్ ఫైనల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇవ్వబోయే చీరల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. మంత్రి సీతక్క ఫైనల్ చేసిన చీరలను మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి చూపించారు. లైట్ బ్లూకలర్ రంగులో ఉన్న ఈ చీరల అంచులో జాతీయ జెండా రంగులో ఉండేలా మూడు రంగులను డిజైన్ చేశారు. సీఎంకు చీరలు చూపించిన వారిలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

# సీఎం రేవంత్‌కు జ్ఞానోదయం కల్పించాలి..

# అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ వినతి పత్రాలు..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను సీఎం రేవంత్ రెడ్డి కాలరాశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలన్నారు. లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి విలాసవంతమైన టూర్లలో పాల్గొంటున్నారని విమర్శించారు. గిరిజన రైతులకు బెయిల్ రాకుండా కోర్డులో అడ్డుకుంటున్నారని, ఛాతీనొప్పి వచ్చినా చేతులకు బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసేవరకు బీఆర్ఎస్ నాయకులు వెంటపడి నిలదీస్తామన్నారు.

# అయ్యో ..ఎంత కష్టమొచ్చింది బిడ్డా.!

# ఫిజిక్స్ టీచర్ టార్చర్..సెవెంత్ క్లాస్ స్టూడెంట్ సూసైడ్...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో విషాదం నెలకొంది. ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంతకీ అసలేం జరిగిందంటే..హయత్‌నగర్ నేతాజీ నగర్ బ్రాంచ్ అయినా నారాయణ రెసిడెన్షియల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతూ, హాస్టల్‌లో ఉంటున్నాడు లోహిత్. రాత్రి హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో లోహిత్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అది గమనించిన తోటి విద్యార్థులు వెంటనే హాస్టల్ యాజమాన్యంకు సమాచారం ఇవ్వగా.. హాస్టల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించారు.





విషయం తెలిసి బాలుడి తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఫిజిక్స్ టీచర్ క్లాస్ రూమ్‌లో క్లాస్ లీడర్‌తో కొట్టించడంతో పాటు టీచర్ వేధించడంతో విద్యార్థి లోహిత్ చనిపోయాడంటూ కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి మృతిపై హాస్టల్ యాజమాన్యం పొంతన లేని సమాధానం చెబుతోందని హాస్టల్ ఎదుట విద్యార్థి బంధువులు ఆందోళన దిగడంతో పోలీసులను భారీగా మోహరించారు. స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి.. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు.

# భట్టి వర్సెస్ హరీష్..సవాళ్లు, ప్రతి సవాళ్లతో దద్దరిల్లిన రాష్ట్ర అసెంబ్లీ..

చేస్తోందన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని భట్టి అన్నారు. ప్లకార్డులు తీసుకురావద్దని రూల్స్ బుక్‌లో స్పష్టంగా ఉందని, ఆర్ఎస్ నేతలు సభ హక్కులను ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు.ఎఫ్ఆర్బీఎం రుణ పరిమితిపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య మాటలయుద్ధం జరిగింది. అప్పుల వివరాలను భట్టి విక్రమార్క వెల్లడించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు 51వేల 200 కోట్లు అని తెలిపారు. భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. అప్పులపై ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీష్ రావు మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భట్టి విక్రమార్కను హరీష్‌రావు డిప్యూటీ స్పీకర్ అంటూ సంబోధించారు. ఈ విషయాన్ని స్పీకర్ గుర్తుచేశారు. మళ్లీ హరీష్‌రావు అలాగే నోరుజారారు. అంతేగాదు, భట్టి సీఎం కావాలని కోరుకుంటున్నట్లు హరీష్‌రావు చెప్పారు. అప్పులపై ప్రత్యేక చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా? అని భట్టి బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసరగా.. భట్టి సవాలును స్వీకరిస్తున్నాం.. చర్చకు సిద్ధమే అని హరీష్‌రావు తెలిపారు.

# నువ్వు మొగోడివైతే అలా చేయి.. రేవంత్‌కు కేటీఆర్ సవాల్...!

కేటీఆర్ తొలిసారి స్పందించారు. ఎవరి జైల్లో పెట్టాలని చూడటం ప్రభుత్వం చేయాల్సిన పనికాదన్నారు. తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, గురుకుల పాఠశాలల నుంచి మొదలుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సమస్యల పైన వారికి ప్రభుత్వం చేసిన కార్యక్రమాల పైన చర్చ పెట్టాలన్నారు.

## శానస మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల రచ్చ..!

తమతమ స్థానాల్లో వెళ్లి కూర్చోవాలని పదేపదే విజ్ఞప్తి చేసినా వారు వినిపించుకోకుండా నిరసన కొనసాగించారు. రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు అనుమతించాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ్యుల ఆందోళనల మధ్య రేపటికి వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో లగచర్ల రైతులకు సంఘీభావంగా తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు.. వ్యతిరేకించిన విపక్షాలు

ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలిఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకులోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది.

**వ్యతిరేకించిన విపక్షాలు..** ఓటింగ్‌కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్ తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు.

**టీడీపీ బేషరతు మద్దతు..** ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతు తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిల్లుకు మద్దతు తెలపగా, విపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శివసేన ఉద్ధవ్ వర్గం బిల్లును వ్యతిరేకించగా, శిందే వర్గం సభ్యులు మద్దతు తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, ఎంఐఎం, సీపీఎం సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఎన్సీపీ ఎస్పీ సభ్యురాలు సుప్రియా శూలే బిల్లును వ్యతిరేకించారు.

టీఆర్ బాలు కోరినట్లు బిల్లును జేపీసీకి పంపించి చర్చకు ముగింపు పలకాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు. సమాఖ్య స్ఫూర్తికి జమిలి బిల్లు విరుద్ధం కాదని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చెప్పారు.

# ఫార్ములా -ఈ కార్ రేసు కేసు.. ఏ1 గా కేటీఆర్.. అరెస్టుకు రంగం సిద్ధం...!

చేర్చబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే ఏసీబీ (ఏసీబీ) స్పీడ్ పెంచబోతున్న నేపథ్యంలో ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఉన్నతాధికారులు భేటీ కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఏ క్షణంలో ఏం జరగబోతున్నదనే దానిపై ఇటు బీఆర్ఎస్‌లో అటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఉత్కంఠగా మారింది.

**తండ్రి, కొడుకులకు వ్యూహాత్మకంగా చెక్..**

గత ప్రభుత్వ నిర్ణయాల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు పకడ్బందీగా ముందుకు వెళ్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్తు ఒప్పందాలపై, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో తప్పిదాలపై జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికతో పాటు ఫార్ములా -ఈ కార్ రేసు అంశంలో గవర్నర్ ఇచ్చిన అనుమతిని ఏసీబీకి పంపాలని ఒకే రోజు నిర్ణయించడం ఆసక్తిగా మారింది. అలాగే విద్యుత్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తుత సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టి చర్చించాలని భావిస్తోంది. ఇక ఈ అంశంలో మాజీ సీఎం కేసీఆర్‌పై తీసుకునే యాక్షన్‌పై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటన చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ం

## తెలంగాణ ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు ఊరట

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 17:** మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ చదివినా, తెలంగాణ స్థానికత లేకుండా ఇక్కడ ఎంబీబీఎస్, బీడీఎస్ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 140ని సవరణ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు.జీవో 140 ప్రకారం 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవడంతో పాటు ఎంబీబీఎస్ కూడా ఇక్కడే పూర్తి చేసిన వారికి తెలంగాణ స్థానికత కల్పిస్తారు. ఈ జీవో అమలను ప్రస్తుతం హైకోర్టు నిలిపివేసింది.



జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 18 -12-2024



# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 17 :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు వెలువడుతున్న నేపథ్యంలో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. దీనికి తోడు అంతర్జాతీయ బలహీన సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,064 పాయింట్లు నష్టపోయి 80,684కి పడిపోయింది. నిఫ్టీ 332 పాయింట్లు కోల్పోయి 24,336 వద్ద స్థిరపడింది.బీఎస్ఈ సెన్సెక్స్ లో భారతి ఎయిర్ టెల్ (-2.83%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-2.46%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-2.40%), టీసీఎస్ (-2.07%), ఏషియన్ పెయింట్స్ (-1.94%) టాప్ లూజర్లుగా ఉన్నాయి.



## ఫస్ట్ నైట్ వధువు ఇచ్చిన పాలు తాగిండు..తెల్లారేసరికి సీన్ సితారే...?




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 17:** ఓ వ్యక్తికి తాను ఇష్టపడిన యువతితో పెళ్లి జరిగింది. కట్ చేస్తే.. ఫస్ట్ నైట్ రోజున వధువు ఇచ్చిన పాలు తాగి ఆస్పత్రి పాలయ్యాడు ఆ వరుడు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో చోటు చేసుకుంది. ఇంతకీ ఆ స్టోరీ ఏంటంటే.? వివరాల్లోకి వెళ్తే.. ఛతర్‌పూర్‌లో నివాసముంటున్న 29 ఏళ్ల రాజ్‌దీప్ రావత్.. తను ఇష్టపడిన యువతి ఖుషీ తివారీని డిసెంబర్ 11న హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాతి రోజు ఇద్దరికి ఫస్ట్ నైట్ కావడంతో.. ఆ సమయంలో పాల గ్లాస్ తీసుకుని గదిలోకి వచ్చింది నవవధువు. ఆమె తీసుకొచ్చిన పాలు తాగి ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోయాడు వరుడు. సీన్ కట్ చేస్తే.. తెల్లవారుజామున లేచి చూసేసరికి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. అతడి ఇంట్లో రూ. లక్ష విలువ చేసే వెండి, బంగారు ఆభరణాలు మాయం కావడమే కాదు.. వధువు కూడా అదృశ్యమైంది. దీంతో సదరు వ్యక్తి, అతడి తండ్రి ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వధువు, ఆమె సోదరుడు, సోదరుడి స్నేహితుడితో సహా నలుగురిపై కేసు నమోదు చేసి.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సదరు మహిళకు అంతకముందే రెండుసార్లు పెళ్లిళ్లు జరిగాయని.. ఈజీ మనీ కోసం ఆశపడి.. ఇలా నిత్య పెళ్లికూతురి అవతారం ఎత్తిందని స్థానికులు చెబుతున్నారు.

## హష్ మనీ కేసు.. ట్రంప్‌కు భారీ షాక్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 17:** అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు భారీ షాక్ తగిలింది. హష్ మనీ చెల్లింపుల కేసులో ఆయనపై నమోదైన అభియోగాలను కొట్టివేసేం దుకు న్యూయార్క్ కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో తనకు ఉపశమనం కల్పించాలంటూ ట్రంప్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై మన్‌హట్టన్ న్యాయమూర్తి సోమవారం విచారణ చేపట్టారు. అధ్యక్షులకు విస్తృతమైన రక్షణ కల్పించే సుప్రీంకోర్టు నిర్ణయం.. ఈ కేసుకు వర్తించదని పేర్కొన్నారు. అధికారిక చర్యలకు సంబంధించిన కేసుల్లో మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనధికార ప్రవర్తనకు రక్షణ వర్తించదని వ్యాఖ్యానించారు.డోనాల్డ్ ట్రంప్ 2006లో తనతో శృంగారం చేశారని.. పోర్న్ సినిమాల్లో నటించే స్టార్మీ డేనియల్స్ ఆరోపించారు. 'ఆ విషయాన్ని' బయటపెట్టకూడదంటూ తనను బెదిరించిట్లు వెల్లడించారు. 2016 ఎన్నికలకు ముందు, ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు ట్రంప్ లాయరు తనకు 1.30 లక్షల డాలర్లు ఇచ్చారని స్మార్టీ డేనియల్స్ చెప్పారు. ఆ తరువాత, ట్రంప్ లీగల్ టీంలోని ఓ న్యాయవాదే డేనియల్స్ ఆరోపణలు నిజమేనంటూ ప్రకటించారు. ట్రంప్ మాజీ లాయర్ మైఖేల్ కోహెల్ 1,30,000 డాలర్లు డేనియల్స్‌కు ముట్టజెప్పారని, తరువాత ఆ మొత్తాన్ని కోహెన్‌కు ట్రంప్ అందజేశారని న్యాయవాది రూడీ గియూలియానీ చెప్పారు. రికార్డుల్లో ఈ మొత్తాన్ని 'లీగల్ ఫీజు' కింద చెల్లించినట్టు ఉందన్నారు. ఈ కేసులో ఐదేండ్లుగా ట్రంప్‌పై విచారణ కొనసాగుతున్నది.

## మొన్న పాలస్తీనా.. నిన్న బంగ్లాదేశ్ బ్యాగ్.. వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 17:** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. మొన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. ఇవాళ 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు.బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు. ప్రియాంక గాంధీ మొన్న పాలస్తీనా అని రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరయ్యారు. పాలస్తీనా సంఘీభావానికి చిహ్నంగా భావించే పుచ్చకాయ, శాంతి చిహ్నాలు వంటివి ఆ బ్యాగ్‌పై ఉన్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా ప్రియాంక గాంధీ గళమెత్తారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలో 'జాతి హత్య'లకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీరును కూడా ఆమె నిందించారు. గత వారం ఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం ఛార్జ్ డి అఫైర్స్ అబేద్ ఎల్రాజెగ్ అబు జాజర్‌ను కూడా ఆమె కలిశారు.

# ఓరేయ్ పోతావ్ రా..ఇలాంటి దిమాక్ లేని పని ఏందిరా... వీడి చేసిన పని చూస్తే ప్రాణాలు పైకే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 17:** ప్రస్తుతం అంతా రీల్స్ మానియా కొనసాగుతోంది. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రీల్స్ చేస్తూ ఫేమస్ అవ్వాలని ఆరాటపడుతున్నారు. ఇక యువత ఈ పిచ్చి మరింత ముదురుతోందని చెప్పాలి. రీల్ బాయ్స్ రీల్ కోసం ఏమైనా చేస్తా.. ఇదే నినాదంగా మారుతోంది. సోషల్ మీడియాలో వైరల్ కావడానికి కొందరు ఏం చేయడానికైనా సిద్ధపడుతున్నారు. కొంతమంది తమ ప్రాణాలను పణంగా పెట్టడానికి కూడా వెనుకాడరు. ఇలాంటి వీడియోలు ఇప్పటికే అనేకం చూశాం. కొన్ని రీల్స్ చూస్తుంటే, మన కళ్లను మనమే నమ్మలేకుండా ఉంటున్నాయి. ఇక్కడ అలాంటిదే ఒక షాకింగ్ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఒక యువకు నడుస్తున్న రైలు ముందు పడుకుని ఉన్నాడు. ఆ తర్వాత ఏం జరిగిందనేది మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. చౌహాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వీడియోలో,ఓ టీనేజీ యువకుడు రీల్స్ పిచ్చితో తన ప్రాణాలను పణంగా పెట్టాడు. రైల్వే ట్రాక్‌పై రైలు వచ్చిన శబ్దం స్పష్టంగా వినబడుతోంది.

ఇంతలో ఒక యువకుడు నడుచుకుంటూ వచ్చి రైలు వస్తున్న ట్రాక్‌లోనే పడుకున్నాడు. అక్కడున్న మరికొందరు అదంతా ఫోటో షూట్ చేస్తున్నారు. ఇంతలో ఒక సూపర్ ఫాస్ట్ రైలు అతివేగంతో ట్రాక్ పైకి వచ్చింది. బాలుడు ఊపిరి బిగపట్టి నేలపై పడుకున్నాడు.



రైలు అతడి మీదుగా వెళుతుంది. అది చాలా పొడవైన రైలు, యువకుడి మీదుగా వెళ్ళడానికి ఒక నిమిషం కంటే ఎక్కువ సమయం పట్టింది. ట్రాక్‌కి ఇటువైపు నిలబడి ఉన్న వ్యక్తి మొత్తం వీడియోలు చేస్తూ బిజీగా ఉన్నాడు. రైలు మొత్తం యువకుడి మీదుగా దాటివెళ్లింది.. ఆ వెంటనే అతడు తన బట్టలకు అంటుకున్న దుమ్మును దులుపుకుంటూ లేచి నిలబడతాడు.

ఇన్‌స్టా రీల్‌పై నెటిజన్లు భారీగా కామెంట్లు చేస్తున్నారు. యమ ధర్మరాజు ఈరోజు సెలవు పెట్టినట్లుంది. అందుకే బతికిపోయావ్ అంటూ ఒకరు కామెంట్ చేశారు. మరొకరు కోపంతో ఇలాంటి వారు బ్రతికితే బాధగా ఉంది అంటూ మండిపడ్డారు.

# పెళ్లి మండపంలోనే మరదలిని ఒళ్లో కూర్చోబెట్టుకొని వరుడి సరసాలు.. పాపం పెళ్లి కూతురు..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 17:** ప్రస్తుతం పెళ్లి సీజన్ నడుస్తోంది. వివాహ వేడుక అంటేనే చుట్టాలు, ఫ్రెండ్స్‌తో ఇళ్లంతా సందడి వాతావరణం. మెహంది ఫంక్షన్, హల్దీ డ్యాన్స్‌లు, ఆటలు, పాటలతో పెళ్లి వేడుకలు దుమ్ములేపుతుంటాయి. ఇకపోతే, పెళ్లి సందడిలో వధూవరుల బంధువులు, స్నేహితులు తమ డ్యాన్స్‌తో అతిథులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా జరిగిన ఓ పెళ్లి కార్యక్రమంలో వధువు సోదరి చేసిన డ్యాన్స్ నెట్టింట హల్‌చల్ చేసింది. ఆ సమయంలో వరుడితో ప్రవర్తించిన తీరు అక్కడి వారందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది. ఇక, ఆ క్షణంలో వధువు ముఖం చూడాలి. దెబ్బకు ఆ డ్యాన్స్ చూసి బిత్తరపోయి సైలెంట్‌గా ఉండిపోయింది పాపం. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అనే ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఈ వీడియో షేర్ చేశారు. వైరల్ అవుతున్న వీడియోలో



పెళ్లి వేడుక సందర్భంగా నూతన వధూవరులు వేదికపై సోఫాలో కూర్చుని ఉన్నారు. ఆ సమయంలో వధువు సోదరి డ్యాన్స్ చేయడం ప్రారంభించింది. బాలీవుడ్ హిట్ సాంగ్ "వో జింకే ఆగే జీ, వో జింకే పేచే జీ.." సాంగ్‌కు ఆమె స్టైలిష్ గా స్టెప్పులేసింది. అంతటి ఆగలేదు.. వేదికపై ఉన్న వరుడితో కూడా హద్దు మీరి ప్రవర్తించింది. డ్యాన్స్ వేస్తూ వరుడి ఒళ్లో కూర్చోవడం, వరుడి మెడ చుట్టూ చేతులు వేసి కౌగిలించుకోవడం వంటి పనులు చేసింది. ఆమె డ్యాన్స్‌కు వరుడు సిగ్గుపడిపోయాడు. ఇదంతా చూస్తూ..ఆ పక్కనే కూర్చున్న వధువు కోపంగా చూస్తూ సైలెంట్‌గా ఉండిపోయింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వైరల్ వీడియోను ఇప్పటివరకు దాదాపు 8 లక్షల మంది చూశారు. 79.5 వేల మంది ఆ వీడియోను లైక్ చేశారు. ఆ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో ఫన్నీ కామెంట్లు చేశారు.

# కొత్త సంవత్సరంలోనే బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎంపిక

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 17:** బీజేపీ కొత్త సంవత్సరంలో తమ నూతన సారథిని ఎన్నుకోనున్నట్లు సమాచారం. ఫిబ్రవరి చివరికి ఆ ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కమలం పార్టీ సీనియర్ నేతలు అంటున్నారు. కొన్ని రాష్ట్రాల అధ్యక్షుల పదవీకాలం ఇప్పటికే పూర్తైన నేపథ్యంలో .. వచ్చే నెలలో వారిని మార్చనున్నట్లు టాక్. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంది.కాగా, ఫిబ్రవరి చివరికి కొత్త అధ్యక్షుడు బాధ్యతలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం. కేంద్రమంత్రులుగా పని చేస్తున్న వారిలోనే ఒకరికి బీజేపీ జాతీయాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగిస్తారా? లేక కొత్త వారికి ఛాన్స్ ఇస్తారా? అనే దానిపై ఉత్కంఠ కొనసాగుతుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్న జేపీ నడ్డా 2020లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే, మూడోసారి కేంద్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. మామూలుగా పార్టీ చీఫ్ పదవీకాలం మూడేళ్లు.. కానీ, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని కమలం పార్టీ పొడిగించారు.



# అహాన్ని పక్కన పెట్టకుంటే అగాధంలో పడిపోతాం.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్



**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, డిసెంబర్ 17:** అందరూ అహాన్ని పక్కన పెట్టాలని లేదంటే అగాధంలో పడిపోతారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. శాశ్వతమైన ఆనందం, సంతృప్తిని గుర్తించినప్పుడే నిస్వార్థ సేవ చేయగలమని అన్నారు. దానివల్లే ఇతరులకు సహాయపడే ధోరణిని కూడా పెరుగుతందని అన్నారు. మహారాష్ట్రలోని పూణె లో జరిగిన భారత్ వికాస్ పరిషత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమాజంలో ప్రతిదీ తప్పుగానే జరుగుతుందనే అభిప్రాయం పెరుగుతోందని అన్నారు. "అయితే, ప్రతి ప్రతికూల అంశానికి సమాజంలో 40 రెట్లు ఎక్కువ మంచి, ఉదాత్తమైన సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సానుకూల ప్రయత్నాల గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం. ఎందుకంటే, సేవ అనేది సమాజంలో శాశ్వత నమ్మకాన్ని పెంపొందిస్తుంది" అని ఆయన అన్నారు. "రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం.. మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం (ఇగోతోఉంటే)గానే ఉంటామంటే.. అగాధంలో పడిపోతాం" అని మోహన్ భగవత్ హితవు పలికారు. ప్రతి వ్యక్తిలో సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తినిచ్చే 'సర్వశక్తిమంతుడు' ఉంటాడని అన్నారు. అలానే అహం కూడా ఉంటుందని అన్నారు. అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో అనేక మంచి కార్యక్రమాలకు ఆర్ఎస్ఎస్ మద్దతు ఇస్తుందని

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
'చూసి మురవాలె'
బుధవారం 18 -12-2024




# హాట్ ఫోజులతో కేక ..అమైరా దస్తూర్ పిక్స్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: బాలీవుడ్ బ్యూటీ అమైరా దస్తూర్ తన హాట్ పిక్స్ తో పోరగాళ్ల మతులు పోగోడుతున్నాయి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన పిక్స్ సోషల్ మీడియాలో రచ్చలేపుతున్నాయి. మరి... మీరు ఓ లుక్కేయండి.

# మంచు మనోజ్ దే తప్పు అంటూ లెటర్ విడుదల చేసిన మోహన్ బాబు భార్య..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: గత కొన్ని రోజులుగా మంచు కుటుంబలో వివాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మంచు మనోజ్ వర్సెస్ మోహన్ బాబు, విష్ణు అన్నట్టు ఈ వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలు పోలీసుల వరకు వెళ్లడం, ఇంటి ముందు బౌన్సర్లు పెట్టి గొడవలు చేయడం.. ఇలా సాగుతూనే ఉన్నాయి. ఇటీవల మోహన్ బాబు తన గన్ ని కూడా పోలీసులకు అవ్పగించారు. మంచు మనోజ్ ఆళ్లగడ్డ వెళ్ళిపోయాడు. దీంతో గొడవ సద్దుమణుగుతుంది అనుకున్నారు. కానీ తాజాగా మోహన్ బాబు భార్య, మంచు మనోజ్ తల్లి నిర్మల అధికారికంగా పోలీసులకు ఓ లెటర్ ని విడుదల చేసింది. ఈ లెటర్ లో మంచు మనోజ్ కి వ్యతిరేకంగా తల్లి రాయడంతో ప్రస్తుతం ఈ లేఖ సంచలనంగా మారింది. పోలీసులకు విడుదల చేసిన లెటర్ లో మనోజ్ తల్లి నిర్మల.. నేను మోహన్ బాబు భార్య మంచు నిర్మలా మోహాన్ బాబు. జల్పల్లిలో ఉంటున్నాను. డిసెంబరు 14వ తేదీన నా పుట్టినరోజు సందర్భంగా నా పెద్ద కుమారుడు అయిన విష్ణు మంచు జల్పల్లి ఇంటికి వచ్చి కేకు తీసుకొచ్చి సెలబ్రేట్ చేసాడు. దీనికి నా చిన్న కుమారుడైన మనోజ్.. ఇంటికి వచ్చిన విష్ణు ఫుటేజ్ని బయట పెట్టి, దాన్ని విష్ణు గొడవ చేసినట్టు లేనిపోని అభాండాలు వేసి పోలీస్ కంప్లయింట్ ఇచ్చినట్టు తెలిసింది.

నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, నా పుట్టినరోజు సందర్భంగా విష్ణు కేక్ తీసుకుని ఇంటికి వచ్చాడు. అలాగే తన రూములో ఉన్న సామాను తీసుకున్నాడు. ఉన్న కొద్దిసేపు నాతోటి ఉండి కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేసాడు, నా చిన్న కొడుకైన మనోజ్ కి ఈ ఇంట్లో ఎంత హక్కు ఉందో, అలాగే నా పెద్ద కొడుకు అయిన విష్ణుకి కూడా అంతే హక్కు ఉంది. నా పెద్ద కొడుకు అయిన విష్ణు ఎటువంటి దౌర్జన్యంతో కానీ, మనుషులతో కానీ ఇంట్లోకి రాలేదు, గొడవ చేయలేదు. మనోజ్ కంప్లయింట్ చేసిన దానిలో నిజం లేదు. ఈ ఇంట్లో పని చేసే వాళ్ళు కూడా మేమిక్కడ పని చేయలేమని వాళ్ళే మానేసారు. ఇందులో విష్ణు ప్రమేయం ఎంతమాత్రం లేదు. విష్ణు మా జల్పల్లి ఇంటికి వచ్చాడు, నా పుట్టిన రోజు సెలబ్రేట్ చేశాడు, విష్ణు గదిలో వున్న తన సామాను తీసుకున్నాడు, వెళ్ళిపోయాడు, అంతకు మించి ఇక్కడ జరిగింది ఏమీ లేదు మీకు తెలియచేస్తున్నాను అని తెలిపింది. మరి దీనిపై పోలీసులు, మంచు మనోజ్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.



## హాట్ ఫోటోలు షేర్ చేసిన.. క్రికెటర్ యుజ్వేంద్ర చహల్ భార్య ధనశ్రీ వర్మ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17:క్రికెటర్ యుజ్వేంద్ర చహల్ భార్య ధనశ్రీ వర్మ డ్యాన్సర్, యాక్టర్, సింగర్ అని తెలిసిందే. తాజాగా ఈ భామ సోషల్ మీడియాలో ఇలా మోడ్రన్ బ్లాక్ డ్రెస్ లో హాట్ హాట్ ఫోటోలు షేర్ చేసి వైరల్ అవుతుంది.

# అల్లు అర్జున్ బెయిల్ రద్దు కానుందా..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్ అరెస్టైన విషయం తెలిసిందే. గత శుక్రవారం అరెస్ట్ కాగా.. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో బన్నీ శనివారం ఉదయం జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా ఈ బెయిల్ రద్దు కానుందా..? అంటూ ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హైకోర్టు జారీ చేసిన 4 వారాల మధ్యంతర బెయిల్ రద్దు చేసేలా పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు రౌండప్ చేస్తున్నాయి. బెయిల్ రద్దు చేసే విషయంపై పోలీసులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారట. ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పేం లేదని, పోలీసులే ఫెయిల్ అయ్యారంటూ ఓ వైపు చర్చ నడుస్తుండగా.. సంధ్య థియేటర్ విజిట్‌కు వెళ్లేందుకు అల్లు అర్జున్ టీంకు పోలీసులు అనుమతి ఇవ్వలేదంటూ ఓ నివేదిక బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో.. పోలీసులు ఇదే రిపోర్ట్‌తో సుప్రీంకోర్టును ఆశ్రయించి మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని కోరనున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరి దీనిపై ఏదైనా ప్రకటన వస్తే క్లారిటీ రానుంది.

# పెళ్ళికి ముందే నాగచైతన్య... శోభిత ఎక్కడికెక్కడికి వెళ్లారంటే..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: తాజాగా నాగచైతన్య శోభిత న్యూయార్క్ టైమ్స్ కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వీరి ప్రేమ, పెళ్లి గురించి అనేక విషయాలు తెలిపారు. ఆల్మోస్ట్ రెండేళ్ల నుంచి ప్రేమించుకొని ఇటీవల కేవలం కుటుంబ సభ్యులు, కొంతమంది సన్నిహితుల మధ్యే వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఇంటర్వ్యూలో వీరిద్దరూ పెళ్ళికి ముందు వెళ్లిన ట్రిప్స్ గురించి కూడా చెప్పారు. మొదట వీరిద్దరూ ముంబైలోని ఓ కాఫీ షాప్ లో కలిశారు. వీరిద్దరి ప్రేమ మొదలయ్యాక కర్ణాటకలోని బందీపూర్ నేషనల్ పార్క్ కి వెళ్లారట. అక్కడ చాలా సమయం గడిపి ఒకరి గురించి ఒకరు మరింత తెలుసుకున్నారట.

అలాగే గత సంవత్సరం నాగచైతన్య పుట్టిన రోజుని సెలబ్రేట్ చేసుకోడానికి లండన్ వెళ్లారట. ఈ సంవత్సరం మార్చ్ లో కూడా మరోసారి లండన్ వెళ్లారు ఈ జంట.

అలాగే ఇటీవల ఆగస్టులో గోవాకు వెళ్లారట. అక్కడే చైతు పెళ్లి ప్రపోజల్ చేయడంతో గోవా నుంచి రాగానే వెంటనే నిశ్చితార్థం చేసుకున్నారు

ఈ జంట అని తెలిపారు. గతంలో పెళ్ళికి ముందు ఈ జంట లండన్ వెళ్ళినప్పుడు ఒక ఫోటో లీక్ అయిన సంగతి తెలిసిందే. ఈ కొన్ని ట్రిప్స్ గురించే చైతు %-% శోభిత తెలిపారు. మరి ఇంకెన్ని ట్రిప్స్ వేసారో తెలియాలి. ఇప్పుడు పెళ్లి అయ్యాక హనీమూన్ కి ఎక్కడికి ట్రిప్ వెళ్తారో చూడాలి.



# బికినిలో.. అవ్నీత్ కౌర్ అందాల ఆరబోత..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: బాలీవుడ్ బ్యూటీ అవ్నీత్ కౌర్.. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలుపెట్టి ఇప్పుడు హీరోయిన్ గా కూడా అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఈ భామ బికినీ పై అందాలు ఆరబోస్తున్న ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాని హీటెక్కిస్తోంది.



# ఎద సొగసులతో.. మదిని దోచుకుంటూ మౌని రాయ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 17: ఈ హాట్ సుందరి పేరు మౌనిరాయ్. బాలీవుడ్‌లో తన అందాలతో మస్త్ ఫేమస్. టీవీ సీరియల్స్, ప్రోగ్రామ్స్‌లో మౌని క్రేజ్ మాములుగా ఉండదు. 'కె. జి. యఫ్1'- హిందీ వర్షన్‌లో గాలి గాలి సాంగ్‌తో దుమ్ముదులిపింది.. మౌని. ఈ బెంగాలీ బ్యూటీ. ఎలాగూ ప్రమోషన్లకు పనికొస్తుందనుకుందేమో.. ఇలా హాట్ హాట్ పోజులతో సోషల్ మీడియాలో రచ్చ చేస్తుంది.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com